ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు 'బెస్ట్ అవైలబుల్'

- ప్రతి ఏడాది కార్పొరేట్ బడుల్లో 150 మంది విద్యార్థులకు అవకాశం
- లాటరీ పద్ధతిలో విద్యార్థుల ఎంపిక
- ఒక్కో విద్యార్థికి రూ. 28 వేల చొప్పున ప్రభుత్వం చెల్లింపు
- ఈనెల 7 వరకు దరఖాస్తులు స్వీకరణ
- కేసీఆర్ ప్రభుత్వం వచ్చాకే ఈ స్కీం అమలు


పదో తరగతి పాసైన విద్యార్థులను అభినందించిన ఎస్సీఆర్పీఎస్ సంఘం నాయకులు

బన్సీలాల్‌పేట్, జూన్ 3 : 2024లో పదో తరగతి పాసైన విద్యార్థులను సోమవారం లోయర్ ట్యాంక్ బండ్‌లోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎస్సీఆర్పీఎస్ జాతీయ అధ్యక్షుడు ఆర్.నాగేశ్వర రావు, రాష్ట్ర అధ్యక్షుడు డి.సుదర్శన్ బాబు, ఉపాధ్యక్షుడు కే.మహేందర్‌లు అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 10 ఏండ్లుగా ఎస్సీ అభివృద్ధి శాఖ నోటిఫికేషన్ జారీ చేసిన అనంతరం షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం (ఎస్సీఆర్పీఎస్) ద్వారా బస్తీలలోని నిరుపేద కుటుంబాలకు ఈ పథకం ప్రయోజనాల గురించి అవగాహన కల్పించి, ఉచిత ప్రవేశాలు కల్పిస్తున్నామని వారు తెలిపారు.

పేద ఎస్సీ,ఎస్టీ పిల్లలకు కార్పొరేట్ విద్య అందించడానికి 2014 నుంచి కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం వరప్రదాయినిగా నిలుస్తున్నదన్నారు. హైదరాబాద్ జిల్లాలో ఎస్సీ అభివృద్ధి శాఖ ద్వారా ప్రతి ఏడాది 150 మంది ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు తమ నివాసానికి సమీపంలోని ప్రైవేట్ స్కూళ్లలో ప్రవేశాలను పొందుతున్నారని, ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు వారి స్కూల్ ఫీజులను ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో నివసిస్తున్న ఐదున్నర ఏండ్లు నిండిన బాలబాలికలు అర్హులన్నారు. వయస్సు, కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అందరి సమక్షంలో లాటరీ పద్ధతిలో అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఎంపికైన విద్యార్థులకు ఫీజు, పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు కొనుగోలు కోసం ఒక్కో విద్యార్థికి రూ.28 వేల చొప్పున ఫీజులను ప్రభుత్వం ఆన్‌లైన్ విధానంలో ఆయా పాఠశాలలకు చెల్లిస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరం కోసం తాజాగా నోటిఫికేషన్ విడుదలైందని, జూన్ 7 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఆసుపత్రిలో జహంగీర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జహంగీర్ కుటుంబానికి అండగా ఉంటాం

బేగంపేట్, జూన్ 3: బేగంపేట్ డివిజన్ మైనార్టీ మాజీ అధ్యక్షుడు జహంగీర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తన కాలుకు గాయం కావడంతో దవాఖానలో చికిత్స తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరిలు సోమవారం జహాంగీర్‌ను ఆసుపత్రిలో పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.

ఈ కార్యక్రమంలో బేగంపేట్ డివిజన్ అధ్యక్షుడు సురేశ్‌యాదవ్, నాయకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు ఇబ్బందులు లేకుండా..

తిరుమలగిరి చౌరస్తాలో గుంతలను పూడ్చివేస్తున్న సిబ్బంది

బొల్లారం,జూన్ 3: వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తిరుమలగిరి ట్రాఫిక్ సీఐ మధుబాబు అన్నారు. తిరుమలగిరి చౌరస్తాలో కంటోన్మెంట్ బోర్డు సిబ్బంది కేబుల్ పనుల నిమిత్తం రోడ్లను తవ్వి పూడ్చకుండా వదిలేయడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది.ఈ మేరకు సోమవారం సీఐ మధుబాబు ప్రత్యేక చర్యలు తీసుకొని వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా తవ్విన గుంతలను పూడ్చివేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు.

ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరానికి విశేష స్పందన

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ శ్రీనివాస్‌గుప్త

కాచిగూడ, జూన్ 3 : కాచిగూడ లింగంపల్లిలోని రాఘవేంద్ర స్వామి దేవాలయం ఎదురుగా న్యూలైఫ్ ఆయుర్వేదిక్ ఆయిల్ థెరపీ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరానికి విశేష స్పందన లభించిందని ప్రముఖ ఆయిల్ థెరఫిస్ట్ డాక్టర్ శ్రీనివాస్‌గుప్త తెలిపారు. ఆయిల్ థెరపీతో దీర్ఘకాలికంగా బాధపడుతున్న రోగాలు కూడా ఆపరేషన్ లేకుండా నయం అవుతాయన్నారు. రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన ఆయిల్ థెరపిస్ట్ డాక్టర్ల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 8247553 984, 7993 856327లో సంప్రదించాలని కోరారు.

వివిధ బీఈ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 3: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ బీఈ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈ (ఏఐసీటీఈ), బీఈ (సీబీసీఎస్), బీఈ (నాన్ సీబీసీఎస్) తదితర కోర్సుల ఎనిమిదో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 20 నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

తెలంగాణ విద్యార్థి ఫోరం రాష్ట్ర అధ్యక్షుడిగా ఆషాడపు మధు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 3: తెలంగాణ విద్యార్థి ఫోరం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నేత ఆషాడపు మధు నియమితులయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన మధు పాఠశాల స్థాయి నుంచే తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొని అటు చదువును ఇటు ఉద్యమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ తనను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం పట్ల రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలు, విద్యార్థుల సంక్షేమం, సమస్యలపై నిరంతరం పోరాడుతానన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూది కీలకపాత్ర

హిమాయత్‌నగర్: తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూది కీలక పాత్ర వహించారని అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్లస్వామి, మీడియా విభాగం జాతీయ అధ్యక్షుడు అవ్వారి భాస్కర్, చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకు స్వామి ప్రకటనలో అన్నారు.

ఫుట్‌పాత్‌పై ఆక్రమణలు తొలగింపు

వాహనదారులకు, పాదచారులకు ఊరట

మహాత్మాగాంధీ రోడ్డులో ఆజం ఫుడ్ రెస్టారెంట్ రోడ్డులో ఫుట్‌పాత్‌లను తొలగించి అక్రమ పార్కింగ్‌లే లేకుండా చేసిన ట్రాఫిక్ పోలీసులు

బేగంపేట్, జూన్ 3: సికింద్రాబాద్ పట్టణానికి మహాత్మాగాంధీ రోడ్డు గుండెకాయ లాంటిదని, అలాంటి ఈ రోడ్డు పూర్తిగా ఫుట్‌పాత్ ఆక్రమణలతో కుంచించుకు పోయిందంటూ నమస్తే తెలంగాణ దిన పత్రికలో ఇటీవల కథనం ప్రచురితం అయిన సంగతి విదితమే. ఈ కథనానికి స్పందించిన సికింద్రాబాద్ మహంకాళి ట్రాఫిక్ పోలీసులు ఎంజీ రోడ్డులోని ఆజం హోటల్‌తో పాటు ఈ లైన్‌లో ఏర్పాటై ఉన్న ఫుట్‌పాత్ ఆక్రమణలను పూర్తి స్థాయిలో తొలిగించారు. దీంతో ఎంజీ రోడ్డు వ్యాపారస్తులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఫుట్‌పాత్ ఆక్రమణలకు పాల్పడితే కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధానంగా ఎంజీ రోడ్డులో ట్యాంక్‌బండ్‌వైపు నుంచి ప్యారడైజ్‌కు వస్తున్న క్రమంలో నల్లగుట్ట మసీదుకు ముందు భాగంలో ఆజం ఫుడ్ రెస్టారెంట్ వద్ద ట్రాఫిక్ జాం, అక్రమ పార్కింగ్‌లు లేకుండా నిత్యం నిఘా ఏర్పాటు చేస్తామని మహంకాళి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఉపా శంకర్ తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

జయానగర్ కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

కంటోన్మెంట్, జూన్ 3: బోర్డు పరిధిలోని ఏ సమస్యలు తలెత్తినా పరిష్కరించేందుకు కృషి చేస్తానని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. ఈ మేరకు న్యూ బోయిన్‌పల్లి కృష్ణారెడ్డి కాలనీ, జయానగర్, న్యూ సిటీ కాలనీలో విద్యుత్ సరఫరాకు అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలు నరికి ఇళ్లముందు వేయడం, కడక్ పురాలో కలుషిత నీరు సమస్యను పరిష్కరించాలని స్థానిక మహిళలు జంపన ప్రతాప్‌కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో సోమవారం సమస్యలు ఉన్న ప్రాంతాల్లో పర్యటించి బోర్డు శానిటేషన్ విభాగం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సిబ్బంది సహకారంతో ఇళ్ల ముందున్న చెట్ల కొమ్మలను తొలగింపజేశారు. అదేవిధంగా కలుషిత నీరు సరఫరా కాకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. ప్రజలు బస్తీల్లో కాలనీల్లో సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీ, బస్తీ వాసులు నిజాముద్దీన్, నాగేశ్వర్ రావు, బాబూరావు, సిరాజ్, షౌకత్, ఫారూఖ్ పాల్గొన్నారు.

ఓయూలో మాజీ మంత్రి హరీశ్‌రావు జన్మదిన వేడుకలు

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు జన్మదినం సందర్భంగా విద్యార్థులు, నిరుద్యోగులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 3: రాష్ట్ర మాజీ మంత్రి హరీశ్‌రావు జన్మదిన వేడుకలను ఉస్మానియా యూనివర్సిటీలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి బొల్లు నాగరాజుయాదవ్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, నిరుద్యోగులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి వైద్యరంగం, ఇరిగేషన్ రంగంలో తనదైన ముద్ర వేసి, తెలంగాణను అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లారని కొనియాడారు. కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తూ బంగారు తెలంగాణ నిర్మాణం కోసం అహర్నిశలు కష్టపడిన వ్యక్తి హరీశ్‌రావు అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు, తొట్ల స్వామియాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సూరంపల్లి పరుశురాం, జంగా అవినాశ్, జంగయ్య, పెద్దమ్మ రమేశ్, రాజేశ్‌నాయక్, నాగేంద్ర, అవినాశ్, రామకృష్ణ, స్వరాజ్, బాలు, దినేశ్, రాజుకుమార్, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

వయోధికులకు ఉచిత వైద్య పరీక్షలు

శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సింగం శ్రీనివాస్‌రావు

అమీర్‌పేట్, జూన్ 3: ఎస్ఆర్‌నగర్ వయోధికుల మండలి కార్యాలయంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఎస్ఆర్‌నగర్‌కు చెందిన మాగ్నిస్ డయాగ్నస్టిక్స్ అధినేత డాక్టర్ సింగం శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరంలో వయోధికులు పెద్దసంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సింగం శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. శిబిరంలో పాల్గొన్న మా జీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి మాగ్నిస్ అధినేత డాక్టర్ సింగం శ్రీనివాస్‌రావు వయోధికులకు అందిస్తున్న వైద్య సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వయోధికుల మండలి మాణిక్‌రావు పాటి, శ్రీ శ్రీనివాస సమాజ సేవా ట్రస్ట్ అధ్యక్షులు డి.పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థికి బీఎల్ఆర్ ట్రస్టు ఆర్థిక సాయం

మల్లాపూర్, జూన్ 3: ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థులకు చేయూతనిస్తూ ఆర్థికంగా తనవంతు కృషి చేస్తున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అభినందించారు. నల్గొండలోని మెడికల్ కాలేజీలో 3వ సంవత్సరం చదువుతున్న మల్లాపూర్‌కు చెందిన పి. శ్రావణి కాలేజీ ఫీజును బీఎల్ఆర్ ట్రస్టు ద్వారా సోమవారం మాజీ మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందజేశారు.

గెస్ట్ లెక్చరర్లను రెన్యువల్ చేయాలి

హిమాయత్‌నగర్, జూన్ 3: రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 10 ఏండ్లుగా పనిచేస్తున్న 1654 మంది గెస్టు లెక్చరర్లను కళాశాలలు ప్రారంభమైన వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వానికి, ఇంటర్ బోర్డు అధికారులకు ఆలిండియా డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (ఏఐడీఎస్వో) రాష్ట్ర అధ్యక్షుడు జె.మల్లేశ్, రాష్ట్ర క్యాదర్శి ఎ.సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించి 10 ఏండ్ల నుంచి ప్రభుత్వ కాలేజీల బలోపేతానికి కృషి చేస్తున్న అతిథి అధ్యాపకులను ఆటోరినివల్ చేయాలని కోరారు. జూన్ 1 నుంచే ఆటోరినివల్ వర్తింప జేయాలన్నారు. అంతేగాకుండా 3 నెలల పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

ముగిసిన ఆవిర్భావ వేడుకలు

ఖైరతాబాద్, జూన్ 3: బీఆర్ఎస్ సీనియర్ నేత, హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్‌పర్సన్ కెప్రసన్నరామ్మూర్తి సోమాజిగూడలోని బీఎస్‌మక్తాలో బీఆర్ఎస్ పతాకాన్ని ఆవిష్కరించారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎస్‌కే అహ్మద్, నాయకులు బాబయ్య, కలీం, అమ్జద్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పటిమతోనే ..ప్రత్యేక తెలంగాణ

రెజిమెంటల్‌బజార్‌లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణలో బీఆర్ఎస్ నాయకులు

రెజిమెంటల్‌బజార్‌లో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసిన జీహెచ్ఎంసీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు సీఎన్. నర్సింహ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు

మారేడ్‌పల్లి, జూన్ 3: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మోండా డివిజన్ రెజిమెంటల్‌బజార్‌లో సోమవారం జీహెచ్ఎంసీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు సీఎన్. నర్సింహ ముదిరాజ్ బీఆర్ఎస్ పార్టీ జె ండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులు కీలకపాత్ర పోషించారని తెలిపారు. కేసీఆర్ పోరాట పటిమతో రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కె. అశోక్, జే. మురళీయాదవ్, ప్రవీణ్, శ్రీనివాస్, సందీప్, క్రిస్టోఫర్, రాము, నారాయణ, గణేష్, పరుశ్‌రామ్, రవి, జోడి బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

దళిత బహుజనుల బతుకుల్లో వెలుగులు లేవు

రవీంద్రభారతి, జూన్ 3 : తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాలు గడస్తున్నా దళిత బహుజనుల బతుకుల్లో వెలుగులు లేవని బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ అన్నారు. సోమవారం లిబర్టీ వద్ద ఉన్న దళిత బహుజన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..దళిత బహుజనుల బతుకులు మారాలంటే సామాజిక తెలంగాణ వస్తేనే సాధ్యమని వెల్లడించారు.

PUBLIC NOTICE

General Public is hereby informed that my Client **SRI. MOHAMMED ABID** S/o Sri.Mohammed Haroon, R/o H.No:-9-2-49/1/1, Fatima Nagar, Fatima-e Masjid, Hashmatpet, Bowenpally, Secunderabad-500009, Telangana State has entered into an Agreement of Sale for purchase of all that Open Plot admeasuring 400 Sq.Yds equivalent to 334.45 Sq.Mts in Survey No. 61, situated at Hashmathpet Road, Secunderabad Cantonment, Secunderabad, Telangana State and bounded by NORTH : Neighbour's Plot, SOUTH: Road, EAST: Road, WEST: Road, from the absolute owner and possessor **SMT. DR.RENUKA,** W/o Shri.Dr.M.Nageshwar Rao R/o.Gandhi Nagar, Hyderabad-500080 who acquired the same by virtue of Registered Sale Deed vide Doc.No: 2003/ 1990 dated 09-08-1990 and my client has paid substantial amount as advance sale consideration to the above said person. If any person(s) having any right, title, interest or objections or whatsoever to the above said sale transaction may contact the undersigned with all relevant original documents within SEVEN days from the date of Publication of this notice, otherwise the transaction will be completed and objections will not be entertained thereafter.

M/s.G.Maruthi Rao, Advocates, Office at Plot No.77, H.No:- 04-11-003 Syndicate Bank Colony, West Marredpally, Secunderabad-500026 (Mobile No:-9700022159)
Dt.04-06-2024

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆకాశంలో ఉన్నట్టు కనిపిస్తున్నాడు. చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పిన ఆ మహనీయుడి మాటలను ఆదర్శంగా తీసుకొని సబ్బండ వర్గాలతో కలిసి తెలంగాణ రాష్ట్ర సాధనకు కేసీఆర్ కృషి చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం సచివాలయం పక్కనే కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో దేశంలోనే అతి పొడవైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ, జూన్ 3: రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ హెడ్‌కానిస్టేబుల్ చిమ్నానాయక్ వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(35) సోమవారం శివరాంపల్లి - బుద్వేల్ రైల్వేస్టేషన్ల మధ్య రైలు పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. వివరాలకు 8712568495లో సంప్రదించాలని కోరారు.

వ్యాయామశాలలో సౌకర్యాలు కల్పిస్తాం

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి, జూన్ 3: యువత ఆరోగ్యం కోసం వ్యాయామశాలలో సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాయంలో వెంకటాపురం డివిజన్ ఇందిరానగర్ వీకర్స్ సెక్షన్‌లోని వ్యాయామశాలలో సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి డివిజన్‌కు ఒక ఆధునిక జిమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఇందిరానగర్ వీకర్స్ సెక్షన్‌లోని వ్యాయామశాలకు పరికరాలను అందజేస్తామని, ఇప్పటికే ఉన్న జిమ్‌లను స్వయంగా పరిశీలించి సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితాకిశోర్, అనిల్‌కిశోర్, సంపత్, రమేష్, సయ్యద్ మోసిన్, అనంత్, రాజేష్, సురేష్, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టూరిజం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

ఉప్పల్, జూన్ 3: తెలంగాణ టూరిజం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజమౌళి ఆధ్వర్యంలో సోమవరం ఉప్పల్ శిల్పారామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సుద్దాల అశోక్‌తేజ హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ..టూరిజం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు.

వ్యవస్థాపక దినోత్సవం..

త్యాగరాయగాన సభ శాస్త్రీయ కళలు, నాటకరంగానికి వేదికగా నిలుస్తుందని ఎమ్మెల్సీ ఎస్. మధుసూదనాచారి అన్నారు. సోమవారం ఆయన చిక్కడపల్లి త్యాగరాయ గానసభ 58వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల్లో గానసభ ప్రాచుర్యం పొంది ఐదు దశాబ్దాలుగా సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా మారిందన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి మాట్లాడారు. సంగీత గురువు సంయుక్త శిష్య బృందం, రాగరమ్య ఫైన్ ఆర్ట్ మంజుల శిష్య బృందం శాస్త్రీయ గాన గోష్ఠి పలువురిని విశేషంగా అలరించింది. - ముషీరాబాద్